నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
ఆదివారం | మే 12, 2024 | www.navatelangana.com

సమస్యల పరిష్కారానికి భరోసా

తాంసి : గ్రామ సమస్యలు పరిష్కరించడానికే తానున్నానని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గొల్లఘట్ గ్రామ ప్రజలకు భరోసా కల్పించారు. శనివారం పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా భీంపూర్ మండలం గొల్లఘాట్ గ్రామాన్ని సందర్శించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమ గ్రామాన్ని ఎవరు పట్టించుకోకపోవడం, రోడ్డు, వైద్య సౌకర్యం లేకపోవడంతో ఎన్నికలను గ్రామస్తులు బహిష్కరించారు. ఎమ్మెల్యే ఆ గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులతో సమావేశమై గ్రామాన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. మొదటిసారిగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేను గ్రామస్తులు సన్మానించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగానే గ్రామం వెనుకబాటుకు గురైందన్నారు. ఇప్పుడు అలా జరగడానికి వీల్లేదని, తాను అండగా ఉంటానని తెలిపారు. రోడ్డు సౌకర్యం కల్పిస్తానని పేర్కొన్నారు. గ్రామస్తులందరూ బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సక్కు కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు నాగయ్య, గంగయ్య, వినోద్‌రెడ్డి పాల్గొన్నారు.



కేంద్రంలోనూ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

సిరికొండ : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలోనూ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆ పార్టీ మండల నాయకుడు కుమ్ర రఘురాం అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు మండలంలోని కొండాపూర్, రాంపూర్ తదితర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన అయిదు నెలల్లోనే పేదల సంక్షేమానికి ఆరు గ్యారంటీలను ప్రవేశపెట్టిందన్నారు. బడుగు బహీనవర్గాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణక్కకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంజాన్, పాండు, సాయిని స్వామి, లక్ష్మణ్, అనిల్, రషీద్, ప్రవీణ్ పాల్గొన్నారు.



ప్రచారం పరిసమాప్తం..!

- మూగబోయిన పాటల జోరు..మైకుల హోరు
- చివరి రోజున ర్యాలీలు, సభలతో ప్రచారం ముగింపు
- కోడ్ ఉల్లంఘనలపై యంత్రాంగం నిశిత దృష్టి
- పోలింగ్ కోసం ఆతృతగా ఎదురుచూపులు

లోక్‌సభ సమరం చివరి అంకానికి చేరుకుంది. సుమారు నెలన్నర రోజుల పాటు నువ్వా-నేనా రీతిలో సాగిన ప్రచార పర్వం ముగిసింది. పార్టీలు, అభ్యర్థులను పొగుడుతూ సాగిన పాటల జోరు..పార్టీలకు జిందాబాద్‌లు చెప్పిన మైకుల హోరు మూగబోయింది. శనివారం సాయంత్రం 5గంటలకు ఎక్కడిక్కడ ప్రచారం పరిసమాప్తమైంది. ఇక ఈ నెల 13న జరిగే పోలింగ్‌పైనే అందరి దృష్టి కేంద్రీకృతమవుతోంది. ఎండ తీవ్రతను లెక్కచేయక గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహించిన ప్రధాన పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు ప్రచారం ముగించుకొని ఇంటికే పరిమితమయ్యారు. పోలింగ్‌కు మరో రోజు సమయం ఉండటంతో కాస్త ఉపశమనం పొందారు. మరోపక్క ప్రచారానికి శనివారం చివరి రోజు కావడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలతో పాటు పలు పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు విస్తృత ప్రచారం నిర్వహించారు. జిల్లా, మండల కేంద్రాల్లో ర్యాలీలు, సభలు నిర్వహించి తమకు మద్దతు తెలపాలని అభ్యర్థించడం ప్రాధాన్యం సంతరించుకుంది. మరోపక్క కొన్ని చోట్ల ఓటర్లను ఆకట్టుకునేలా ప్రలోభాలకు పర్వానికి దిగినట్లు ప్రచారం జరుగుతోంది. మరోపక్క కోడ్ ఉల్లంఘిస్తే ఉపేక్షించేదిలేదని అధికార యంత్రాంగం స్పష్టం చేస్తోంది.



ప్రచారం చేపడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణ, మంత్రి సీతక్క, కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోక్‌సభ సమరంలో కీలక ఘట్టమైన ప్రచారపర్వం పరిసమాప్తమైంది. రేపు ఎన్నికల సంగ్రామం జరగనుంది. నోటిఫికేషన్ కు ముందు నుంచే ఈ లోక్‌సభ సీటుపై కన్నేసిన ప్రధాన పార్టీలు ప్రచారాన్ని ప్రారంభించాయి. నోటిఫికేషన్ జారీ అయిన తర్వాత ముమ్మర ప్రచారం చేపట్టాయి. ఆయా పార్టీల తరపున బరిలో నిలిచిన అభ్యర్థులు నిత్యం గ్రామాలు, పట్టణాల్లోని వార్డుల్లో తిరుగుతూ తమకు ఓటేయాలని ప్రజలను అభ్యర్థించారు. వీరిని గెలిపించాలని ఆయా పార్టీల అగ్రనేతలు రావడం..భారీ సభలు, ర్యాలీలతో ఉమ్మడి జిల్లాలో సందడి వాతావరణం కనిపించింది. కాంగ్రెస్ నుంచి ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీతో పాటు సీఎం రేవంత్‌రెడ్డి పలుమార్లు వచ్చారు. బీఆర్ఎస్ తరపున మాజీ సీఎం కేసీఆర్‌తో పాటు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్‌షో నిర్వహించగా బీజేపీ తరపున ఆ పార్టీ అగ్రనేత అమిత్‌షా హాజరయ్యారు. వీరే కాకుండా ఆయా పార్టీల తరపున కీలక నేతలు పలుమార్లు ఉమ్మడి జిల్లాకు వచ్చి ప్రచారాన్ని వేడెక్కించారు.

ఎండలతో ఇబ్బంది..!

ప్రధాన పార్టీల తరపున బరిలో నిలిచిన అభ్యర్థులు విజయం కోసం తీవ్రంగా శ్రమించారు. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో ఆదిలాబాద్ లోక్‌సభ పరిధి అధికంగా ఉండటం..ఇక్కడ ఏడు నియోజకవర్గాలు ఉండటంతో అంతటా ప్రచారం నిర్వహించటం అభ్యర్థులకు సవాల్‌గా మారింది. కీలకమైన గ్రామాలు, మండల, జిల్లా కేంద్రాలకు ఎక్కువ ప్రాధాన్యమిచ్చినట్లు తెలుస్తోంది. కొన్ని మారుమూల గ్రామాలకు అభ్యర్థులు వెళ్లలేని పరిస్థితి ఉండటంతో అక్కడి నాయకులే ప్రచారాన్ని భుజానకెత్తుకున్నారు. పార్టీలు, అభ్యర్థుల తరపున ఇంటింటికి తిరుగుతూ మెనిఫెస్టోను వివరించడం..చేపట్టిన..చేపట్టబోయే అభివృద్ధి పనులను వివరిస్తూ ఓటర్లను అభ్యర్థించారు. మరోపక్క జిల్లాలో ఎండల తీవ్రత అధికంగా ఉండటం కారణంగా ప్రచారాన్ని పూర్తిస్థాయిలో నిర్వహించలేకపోయినట్లు ఆయా పార్టీల నేతలు చెబుతున్నారు. మరోపక్క అభ్యర్థుల తరపున ప్రచార రథాలు నిత్యం ఆయా గ్రామాలకు వెళ్లి ఓటర్లను పలకరించాయి.

అంతా సైలెంట్..!

ఎన్నికల్లో ప్రచారం నిర్వహించడానికి ఎన్నికల సంఘం ఈ నెల 11వ తేదీ వరకు అవకాశం కల్పించింది. ఆదిలాబాద్ లోక్‌సభ పరిధిలో ఏడు నియోజకవర్గాలు ఉండగా సిర్పూర్, ఆసిఫాబాద్‌లో మాత్రం సాయంత్రం 4గంటలకు ముగియగా.. మిగితా ఆదిలాబాద్, బోథ్, ముధోల్, నిర్మల్, ఖానాపూర్ నియోజకవర్గాల్లో మాత్రం సాయంత్రం 6గంటలకు ముగిసింది. ప్రచారానికి సమయం ముగిసిపోవడంతో అక్కడక్కడ ప్రలోభాలకు తెరలేచినట్లు తెలుస్తోంది. ఎవరైనా కోడ్ ఉల్లంఘిస్తే చర్యలకు ఉపక్రమిస్తామని అధికారులు స్పష్టం చేస్తున్నారు. 144సెక్షన్ అమల్లో ఉంటుందని ఐదుగురి కంటే ఎక్కువ మంది సమూహంగా ఉండరాదని చెబుతున్నారు. ముఖ్యంగా ఆదిలాబాద్ పార్లమెంటు పరిధిలోని ఓటరు మాత్రమే ఇక్కడ ఉండాలని ఇతర ప్రాంతాలకు చెందిన వారు వెళ్లిపోవాలని సూచిస్తున్నారు. ఉల్లంఘనలు జరగకుండా చూసుకోవాలని రిటర్నింగ్ అధికారి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

ఆతృతగా ఎదురుచూపులు..!

ప్రచారం ముగిసిపోవడంతో ఇప్పుడంతా పోలింగ్ మీదనే ప్రధాన పార్టీలు దృష్టిసారిస్తున్నాయి. ఎక్కడెక్కడ తమకు ఓట్లు వస్తాయి..ఎక్కడ మైనస్ అవుతాయి.. ఆయా వర్గాల ఓట్లు ఎవరికి వస్తాయి తదితర వాటిని బేరీజు వేసుకుంటున్నారు. ప్రచారంలో భాగంగా అభ్యర్థులు సుమారు రెండు నెలల పాటు పడిన కష్టం అంతా 13న తేదీన జరిగే పోలింగ్ రోజుతో ముగిసిపోతుంది. ఓటర్లు ఎవరిని కరుణిస్తారో..ఎవరిని దూరం పెడుతారోనని ప్రధాన పార్టీల్లో తీవ్ర ఉత్కంఠకు దారితీస్తోంది.ఇప్పటికే ప్రజల్లో పార్టీల మధ్య గెలుపోటములపై తీవ్రస్థాయిలో చర్చలు జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది.



చివరి రోజు ప్రచారంలో సీపీఐ(ఎం) నాయకులు



ఇంటింటి ప్రచారంలో మాజీ మంత్రి జోగు రామన్న, బీఆర్ఎస్ నాయకులు

వసూళ్లకు పాల్పడుతున్న బీజేపీ నాయకులు

- మాజీ మంత్రి జోగు రామన్న



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

హిందూ సిద్ధాంతాలపై కనీస అవగాహన లేని కొంతమంది బిజెపి నాయకులు వ్యాపారుల పాలిట శాపంగా మారుతున్నారని, పాన్(పీఏఎన్) గ్యాంగ్‌గా ఏర్పడి లోక్‌సభ ఎన్నికల వేల ముఖ్య నాయకులు వసూళ్లకు పాల్పడుతూ వ్యాపారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని పలువురు బీజేపీకి చెందిన ముగ్గురు కీలక నాయకులు పాన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపనీలాగా మారి ఎన్నికల చందాలను వసూలు చేస్తున్నారన్న విషయం పత్రికల్లో వచ్చిందని పేర్కొన్నారు. గతంలోనూ వీరు పెద్ద ఎత్తున వ్యాపారాలు చేశారని, ఇతర దేశాల్లోనూ వీరికి వ్యాపారాలు ఉన్నాయని వివరించారు. స్వయంగా ఆర్ఎస్ఎస్‌లో ప్రాతినిధ్యం వహిస్తున్న బడా వ్యాపారులను లక్ష్యంగా చేసుకుంటూ బహిరంగ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే మరింత ప్రమాదకర పరిస్థితులు ఎదురయ్యే అవకాశముందన్నారు. తాను ఎన్నికల్లో గెలిచినా ఓడినా ఎన్నడూ అవినీతికి పాల్పడలేదని, ఆ విషయం ప్రజలకు సైతం స్పష్టంగా తెలుసని అన్నారు. హిందూ సిద్ధాంతాలపై కనీస అవగాహన లేని నాయకులు బీజేపీలో చేరి రాజకీయాలు చేస్తుండడం సిగ్గుచేటని మండిపడ్డారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెడుతూ రాజకీయ పబ్బం గడుపుతున్నారని అన్నారు. అయోధ్య రామ మందిరానికి తాను సైతం లక్ష రూపాయలను విరాళంగా అందించిన విషయాన్నీ గుర్తు చేసిన ఆయన స్థానిక ఎమ్మెల్యే మాత్రం కేవలం యాభై వేల రూపాయల విరాళాన్ని ఇవ్వడం దేనికి నిదర్శనమని ప్రశ్నించారు. ఇటీవల జరిగిన కాంగ్రెస్ పార్టీ ర్యాలిలో ఇన్‌చార్జి మంత్రి సీతక్క ఉండి కూడా జనాలు రాలేదని, బీజేపీ ర్యాలీలో సైతం జనాలు కనిపించలేదని తెలిపారు. తాము అధికారంలో లేనప్పటికీ కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. సమావేశంలో పట్టణ అధ్యక్షులు అజయ్, మాజీ మార్కెట్ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, కోఆప్షన్ ఏజాజ్, నాయకులు విజ్జగిరి నారాయణ, రాజు, గెడం రాము, నయీమ్, పర్వీన్ సుల్తానా పాల్గొన్నారు.

ఆత్రం సుగుణను గెలిపించండి



నవతెలంగాణ-ముధోల్

ఆదిలాబాద్ పార్లమెంటు అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని ముధోల్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ముత్యంరెడ్డి అన్నారు. మండలంలోని బ్రహ్మన్‌గావ్, కారేగాం, ఎడ్‌బిడ్ గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆదిలాబాద్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలను కలిసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఇన్‌చార్జి గంగారెడ్డి, మాజీ ఎంపిటిసి సాయిరెడ్డి పాల్గొన్నారు.

భేషరతుగా కేసులు ఎత్తేయాలి

నవతెలంగాణ-ముధోల్

కేటీఆర్ సభలో నిరసన తెలిపిన హనుమాన్ మాలదారులపై నమోదు అయిన కేసులను భేషరతుగా ఎత్తివేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్‌రావు పటేల్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆంజనేయ స్వాములు శాంతియుతంగా నిరసన తెలిపితే అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. కేటీఆర్ రెచ్చగొట్టే విధంగా మాట్లాడారని ఆరోపించారు. కేటీఆర్ సభల్లో వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని సూచించారు. అరెస్టు చేసినవారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఈశ్వరుడు కావాలా..కోటీశ్వరుడు కావాలా..!

- అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపించింది
- పదేండ్ల బీజేపీ పాలనలో ధరలు రెట్టింపు
- కాంగ్రెస్ గెలిచినా..బీజేపీ గెలిసినా సింగరేణి ప్రయివేటుపరం ఖాయం
- చెన్నూర్‌లో మాజీ మంత్రి తారక రామారావు

నవతెలంగాణ-జైపూర్

నిస్వార్థంగా పని చేసే గని కార్మిక కుటుంబ బిడ్డ కొప్పుల ఈశ్వర్ కావాలా? కోట్ల సంపాదన ఉన్న వంశీకృష్ణ కావాలో ఓటర్లు ఆలోచించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. చెన్నూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శనివారం ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీలే లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. గని కార్మిక కుటుంబం నుండి వచ్చిన కొప్పుల ఈశ్వర్ ప్రజల కోసం పని చేసే నాయకుడని తెలిపారు. కోటీశ్వరుల కుటుంబం నుండి వచ్చిన గడ్డం వంశీకృష్ణకు ప్రజల సమస్యలు ఏం తెలుసని ప్రశ్నించారు. మోసపూరిత వాగ్దానాలు, హామీలతో అరచేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీల అమలులో తెలంగాణ ప్రజలకు మొండి చేయి చూపిస్తోందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుబంధు ఇస్తామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డికి వరి నాట్ల సమయంలో ఇవ్వాల్సి ఉండగా ఓట్ల సమయంలో గుర్తొచ్చిందని విమర్శించారు. చెన్నూర్ నియోజకవర్గంలో ఏడున్నర దశాబ్దాల్లో జరగని అభివృద్ధి కేసీఆర్ ప్రభుత్వంలో తొమ్మిదేండ్లలో చేసి చూపించిన సుమన్ నిబద్ధతగల నాయకుడని కితాబిచ్చారు. లక్ష ఎకరాలకు సాగు నీరందించే చెన్నూర్ ఎత్తిపోతల పథకాన్ని ఎమ్మెల్యే వివేక్ పక్కన పెట్టేశాడని తెలిపారు. అభివృద్ధిని పక్కన పెట్టి కొడుకును ఎంపీగా గెలిపించాలని ఉబలాటపడుతున్నాడని విమర్శించారు. పదేండ్ల బీజేపీ ప్రభుత్వ పాలన కాకులను కొట్టి గద్దలకు వేసినట్లుందని పేర్కొన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటేసినా బీజేపీకి ఓటేసినా సింగరేణి సంస్థ ఆదానీ, అంబానీకి కట్టబెట్టే కుట్ర జరుగుతుందని అన్నారు. మోడీ పాలనలో రేట్లు రెట్టింపు చేశారని, పెట్రోల్, డీజిల్, గ్యాస్, పప్పు, ఉప్పు ప్రతి వస్తువు రేటు పెంచారని వివరించారు. పెట్రోల్, డీజిల్‌పై అదనంగా 34 శాతం పన్ను విధించడంతో వచ్చిన రూ.30 లక్షల కోట్ల నుండి రూ.15లక్షల కోట్లు ఆదానీ, అంబానీకి రుణమాఫీ చేసిన ఘనుడు ప్రధాని మోడీ అని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో చెయ్యి, పువ్వుకు కాకుండా కారు గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

మీతో ఉంటా..మీలో ఒకడినై ఉంటా : బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా గెలిపిస్తే మీతో ఉంటా..మీలో ఒకడినై ఉంటానని బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ భరోసా ఇచ్చారు. కార్మిక కుటుంబం నుండి వచ్చి ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా ప్రజల కోసం పని చేశానని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో మంత్రిగా పని చేసిన తాను ప్రస్తుతం పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ అడుగులో అడుగులు వేస్తూ అనేక కేసులను ఎదుర్కొంటూ ప్రజా సేవలో ఉన్నానని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఉండే నాయకులను కాకుండా స్థానికంగా ఉండే తనను గెలిపించాలని కోరారు. పార్టీలు మార్చుతూ అధికారమే ధ్యేయంగా పోటీ చేస్తున్న నాయకులను గుర్తించాలని కోరారు. తెలంగాణ ఉద్యమ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను చెన్నూర్ నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

అభివృద్ధి నిరోధకుడు ఎమ్మెల్యే వివేక్ : మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

నియోజకవర్గం అభివృద్ధి చెందడం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక పథకాలు మంజూరు చేస్తే కాంగ్రెస్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వాటిని రద్దు చేస్తూ అభివృద్ధి నిరోధకునిగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా నిబద్ధత గల నాయకునిగా అంకిత భావంతో పని చేసిన తాను ఓడిపోవడం బాధాకరమని పేర్కొన్నారు. నాలుగు నెలల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అభివృద్ధి అటకెక్కిందన్నారు. చెన్నూర్ ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష ఎకరాలకు సాగు, తాగు నీరు అందించడం కోసం నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో రూ.1658 కోట్లు మంజూరు చేయించుకున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచిన వివేక్ ఈ పథకాన్ని రద్దు చేయించారని తెలిపారు. కేవలం బాల్క సుమన్ తీసుకొచ్చిన పథకమని రాజకీయ కక్షతో చెన్నూర్ రైతాంగానికి అవసరమైన సాగు నీటిని అడ్డుకున్నారని విమర్శించారు.



మాట్లాడుతున్న కేటీఆర్

సభలో పాల్గొన్న ప్రజలు





ప్రజలకు అభివాదం చేస్తున్న కేటీఆర్, పక్కన బాల్క సుమన్, కొప్పుల ఈశ్వర్

చివరి రోజు జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-నార్నూర్

లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ప్రచారం చివరి రోజు బీఆర్ఎస్ నాయకులు గ్రామాల్లో జోరుగా ప్రచారం నిర్వహించారు. భీంపూర్, కొత్తపెల్లి తదితర గ్రామాల్లో ఇంటింటా తిరిగి ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని ప్రజలను కోరారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోలో పెట్టిన సంక్షేమ పథకాలను వివరించి కారు గుర్తుకు ఓటేయ్యాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు యుార్వేత రూపదేవ్, పార్టీ కార్యదర్శి సయ్యద్ ఖాసీం, మాజీ సర్పంచులు రాథోడ్ విష్ణు, రాథోడ్ సుభద్ర రామేశ్వర్, జిల్లా నాయకులు కాంబ్లె ఉద్ధవ్, మాజీ ఎంపీటీసీ రాథోడ్ రమేష్, సోషల్ మీడియా ఇన్‌చార్జి శశాంక్, రాథోడ్ శివాజీ, గోపాల్, కార్యకర్తలున్నారు.

ఆదిలాబాద్ రూరల్ : మావల మండల కేంద్రంలోని శనివారం బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయ్యాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నల్ల రాజేశ్వర్ ఉమకాంత్ రెడ్డి, గంగన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

జైలులో ఉన్న స్వాములను పరామర్శించిన ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

భైంసాలో జరిగిన సంఘటనకు బాధ్యులను చేస్తూ హనుమాన్ దీక్షలో ఉన్న స్వాములను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించడం చూస్తుంటే హిందువులపై దాడులు మళ్ళీ మొదలయ్యాయని బీజేపీ శాసనసభ పక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, ముధోల్, ఆదిలాబాద్ ఎమ్మెల్యేలు రామారావు, పాయల్ శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సెంట్రల్ జైల్‌లో రిమాండ్‌లో ఉన్న స్వాములను శనివారం ఎమ్మెల్యేలు కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాముడిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేటీఆర్‌కు శాంతియుతంగా నిరసన తెలుపుతుండగా వేరే వర్గానికి చెందిన కొందరు దుండగులు టమాటాలతో కేటీఆర్‌పై చేసిన దాడికి బాధ్యులను చేస్తూ అక్రమంగా కేసులు బానాయించారన్నారు. ఎన్నికలైన వెంటనే ఈ విషయంపై బీజేపీ ఖచ్చితంగా చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

బీఆర్ఎస్ నువీడి అధికార కాంగ్రెస్ పార్టీలోకి వెళ్ళిన నాయకులంతా తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, వారంతా తిరిగి బీఆర్ఎస్‌లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి జోగురామన్న అన్నారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పలువురు టీడీపీ నాయకులు గులాబి గూటికి చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగురామన్న మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి టీడీపీ నాయకులు పార్టీలో చేరారన్నారు. బీఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరిన వారికి అక్కడ సరైన గౌరవం లభించడం లేదని, వారంతా తిరిగి బీఆర్ఎస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, మెట్టు ప్రహ్లాద్, పర్వీన్, ఎజాజ్, విజ్జగిరి నారాయణ పాల్గొన్నారు.

క్రీడా దుస్తులకు నగదు అందజేత



నవతెలంగాణ-నేరడిగొండ

మండలంలో మే 18 నుండి జరగనున్న నేరడిగొండ ప్రీమియర్ లీగ్‌లో యువ క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఎండి షాదబ్ పాషా, హసన్ ట్రేడర్స్ లీగ్‌లో పాల్గొనే ఏ సర్జికల్ స్ట్రైకర్స్ జట్టు సభ్యులకు క్రీడాదుస్తుల కోసం 10వేలు అందించారు. క్రీడాకారులు వారిలోని నైపుణ్యాలను ప్రదర్శించాలన్నారు. మండల కేంద్రంలో ఇలాంటి లీగ్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడా ప్రోత్సహనికి తమవంతు సహకారం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జట్టు కెప్టెన్ జకిఉల్లా, లీగ్ నిర్వాహకులు లఖన్, అనిల్, దినేష్, యోగి, హరీష్, గణేష్, సిద్ధూ పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

నవతెలంగాణ-బజార్‌హత్నూర్



మేతమేయడానికి వెళ్లి ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్‌కు గురై ఎద్దు మరణించిన సంఘటన మండలంలోని దేగామ గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాలు ప్రకారం.. గ్రామానికి చెందిన శంకర అనే రైతు ఎద్దు మేతమేయడానికి వెళ్లి ట్రాన్స్‌ఫార్మర్ వద్ద అమర్చిన విద్యుత్ తీగలు తగిలి షాక్‌కు గురై అక్కడికక్కడే తన మృతి చెందినట్లు తెలిపారు. నష్టపోయిన రైతుకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని కోరారు.

పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ సమయం ఒక గంట పెంపు

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

ఈనెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో పోలింగ్ సమయాన్ని ఒక గంట పెంచుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సాధారణ ఎన్నికల్లో పోలింగ్ సమయం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఉండగా, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున పోలింగ్ సమయాన్ని ఈ పార్లమెంటు ఎన్నికల్లో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందువలన పోలింగ్ సమయం పెంపు వల్ల పోలింగ్ శాతం పెరిగే అవకాశం ఉంటుందన్నారు. ఆదిలాబాద్, బోథ్, నిర్మల్, ముధోల్, ఖానాపూర్ లలో ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు ఆసిఫాబాద్, సిర్పూర్‌లలో ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయమని పేర్కొన్నారు. పోలీసుల సూచనలు పాటిటిస్తూ సహకరించాలని ఆయన కోరారు.

కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-తలమడుగు

అనారోగ్యంతో మృతి చెందిన కుచులపూర్ గ్రామానికి చెందిన జక్కుల శ్రీనివాస్ కుటుంబాన్ని, లింగి గ్రామానికి చెందిన చిలుక అశోక్ భార్య మృతి చెందగా ఆ కుటుంబ సభ్యులను శనివారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మండల బీఆర్ఎస్ నాయకులు తోట వెంకటేష్, జనార్ధన్, కేదారేశ్వర్‌రెడ్డి, వామన్, మహేందర్, చందు, ప్రమోద్ ఉన్నారు.

రాజ్యాంగ రక్షణకు బీజేపీని ఓడించాలి

- సీపీఐ(ఎం) కార్యవర్గ సభ్యులు లంక రాఘవులు



ఆదిలాబాద్ రూరల్: చాందా(టి)లో ప్రచారం నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్రలు పన్నుతోందని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యుడు లంక రాఘవులు అన్నారు. మండలంలోని జందాపూర్, చాంద(టి) గ్రామాల్లో శనివారం పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పాలనలో పేదలకు న్యాయం జరగలేదన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని విధ్వంసం చేయడానికి కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. రైతుల ఆదాయం పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చిన బీజేపీ గిట్టుబాటు ధర అడిగినందుకే 765 మంది రైతులను కాల్చి చంపిదన్నారు. పేదల సంక్షేమాన్ని మరిచి ఆదాయాన్ని అంబానీలకు రూ.లక్ష కోట్లు దోచిపెడుతుందని ఆరోపించారు. ఎన్నికల్లో పేద ప్రజల పక్షాన నిలబడిన ఆత్రం సుగుణక్కను చేతి గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కడదరపు ఆశన్న, ఎస్.స్వామి, గంగారం గ్రామస్తులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో..

ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్ కోరారు. మండలంలోని భీంసరి గ్రామంలో మాజీ సర్పంచ్ బత్తుల గంగరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ గత పదేళ్లుగా కేంద్రంలో మోడీ ప్రభుత్వ పాలనను వివరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చిలుక దేవిదాస్, మెస్రం భాస్కర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కట్ట చంద్రమౌళి, గెడం కేశవ్, రామడుగు జాషువా, ఎంబడి నరేందర్, బత్తిని గణపతి పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్ : పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని, దేశంలో ఫాసిస్టు ఆర్ఎస్ఎస్ బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వెంకటనారాయణ అన్నారు. శనివారం పట్టణంలో కాంగ్రెస్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్‌కు ఓటేయాలని అభ్యర్థించారు. కార్మికులు, రైతాంగం, దళితులు, ఆదివాసీలు, పార్లమెంటరీ సంస్థలు మైనార్టీలో ముస్లింలపై తీవ్రంగా దాడులు సాగిస్తూ ఫాసిస్టు రాజ్యాన్ని ఏర్పాటు చేసి ప్రమాదం ముంచుకు వస్తుందన్నారు. బీజేపీ ప్రభుత్వం మరోసారి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారన్నారు. రాజ్యాంగం మారిస్తే రిజర్వేషన్లు కార్పొరేషన్లు పేద ప్రజలకు ఎలాంటి అవకాశం అందకుండా పోతుందన్నారు. ఉపాధి హామీ కూలీలకు కనీసం రూ.500 ఇవ్వలేదని, జన్‌ధన్ అకౌంట్లకు ప్రతి పేదవాడికి రూ.15 లక్షల ఇస్తానని మోసం చేశారన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు గౌరాల సుభాష్, అర్జున్, ఎర్రజి హరీష్, దత్తు, శ్రీకర్ పాల్గొన్నారు.



ఆదిలాబాద్ రూరల్: భీంసరిలో ప్రచారం నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు



ఆదిలాబాద్‌టౌన్: ప్రచారం నిర్వహిస్తున్న సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు

వరి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

- కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్



నవతెలంగాణ-దిలావర్‌పూర్

వరి కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన వరి ధాన్యం వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అధికారులకు సూచించారు. మండలంలోని దిలావర్‌పూర్, గుండంపల్లిలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరి కొనుగోలు వేగవంతం చేయాలిని, తూకం వేసిన వరి ధాన్యన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. రైతులు వీలైనంత త్వరగా ధాన్యాన్ని ఆరబెట్టి మ్యాచర్ వచ్చేలా చూడాలని పేర్కొన్నారు. అలాగే లోక్‌సభ ఎన్నికలకు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ బి.స్వాతి, ఎంపీడీఓ అరుణ రాణి, ఆర్ఐ సంతోష్, ఎంపీఓ అజీజ్ ఖాన్, పంచాయతీ కార్యదర్శి చంద్ర శేఖర్ ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుల భారీ బైక్ ర్యాలీ

నవతెలంగాణ-కడెం

ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సుగుణ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్, అభ్యర్థి సుగుణ కార్యకర్తలతో కలిసి ద్విచక్ర వాహనాలు నడిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి చెందాలంటే అభ్యర్థి గెలుపు బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త తీసుకోవాలన్నారు. అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ సమస్యల సాధనకు కృషి చేస్తామన్నారు. అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే కేంద్రంలో కాంగ్రెస్, రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావాలంటే ఎంపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మల మల్లేష్ యాదవ్, నిర్మల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొద్దుటూరి సతీష్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు గొల్ల వెంకటేష్, ఎస్సీ జిల్లా అధ్యక్షులు తారి శంకర్, పట్టణ అధ్యక్షులు వాజిద్ ఖాన్, నాయకులు పడిగల భూషణ్, తాళ్లపెల్లి రమేష్, కుడిమేత ఇస్రు పటేల్, రహీం, కుదురుపాక బ్రహ్మచారి, సోషల్ మీడియా ఇన్‌చార్జి రేంకల శ్రీనివాస్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, నాయకులు పాల్గొన్నారు.

నార్నూర్ : కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా పాలన సాధ్యమని బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ అన్నారు. ప్రచారంలో భాగంగా శనివారం మండల కేంద్రంతో పాటు రాజులగూడ, కొత్తపేల్లి-హెచ్, కొత్తపెల్లి ఎస్సీగూడ తదితర గ్రామాల్లో నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలను వివరించారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే మరిన్ని పథకాలు అమలు అవుతాయని తెలిపారు. ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు దేవ్‌రావ్ లోఖండే, సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గజానంద్ నాయక్, ఎంపీటీసీ కోలట్కర్ పరమేశ్వర్, కరీం ఖాన్, రాథోడ్ దత్త, ఉత్తం ఉన్నారు.



బైక్ ర్యాలీలో ద్విచక్రవాహనాలు నడుపుతున్న ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి

నేరడిగొండ : మండల కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అశ్విన్ రెడ్డి ప్రచారంలో భాగంగా పాదయాత్రతో ప్రారంభించారు. ప్రజల కష్టాలను తెలుసుకుంటు హస్తం గుర్తుకు ఓటేయ్యాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దౌలాత్ రావు, బుగ్గారం మాజీ సర్పంచ్ వసంత్, వడూర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

బీజేపీ విధానాలను చీదరించుకుంటున్న ప్రజలు



మాట్లాడుతున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

బీజేపీ విధానాలను, ఆదిలాబాద్ ఎమ్మెల్యే దురాగతాలను ప్రజలు చీదరించుకుంటున్నారని కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రచారం, ఎన్నికల పేరిట కోట్లాది రూపాయలు వసూలు చేస్తున్నారంటూ ఆరోపించారు. శనివారం పట్టణంలోని ప్రజాసేవా భవన్‌లో శనివారం ఏర్పాటు మీడియా సమావేశంలో మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే భయపెట్టి పేదల భూములను కబ్జా చేస్తున్నారని, ఒకవేళ వినకపోతే బెదిరింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. వ్యాపారులు, వైద్యుల నుంచి కోట్లాది రూపాయల డబ్బులు తీసుకుంటున్నది వాస్తవం కాదా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల వ్యవధిలోనే ఐదు గ్యారంటీలను అమలు చేసిందన్నారు. కేంద్రంలో అధికారంలోకి వస్తే ఐదు న్యాయ సూత్రాలను కూడా పక్కగా అమలు చేస్తామన్నారు. పార్లమెంట్ అభ్యర్థిగా సుగుణను గెలిపించడంతో పాటు రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేసేల ప్రతి కార్యకర్త కంకణ బద్దులు కావాలని పిలుపు నిచ్చారు. చివరి రెండు రోజులు చాలా కీలకమని, ప్రజలను కలుస్తూ కాంగ్రెస్ పథకాలను వివరించాలని సూచించారు. ఈ నెల 13న జరిగే పోలింగ్ రోజున వందశాతం ఓటింగ్ శాతం నమోదయ్యే విధంగా ఓటర్లను కేంద్రాలకు తరలించాలని కార్యకర్తలకు సూచించారు. సమావేశంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, మావల ఎంపీపీ దర్శనాల సంగీత ఏవన్, నాయకులు గిమ్మ సంతోష్, భోజారెడ్డి, గణపతిరెడ్డి, ఖయ్యూం, నాయకులు పసుల చంటి పాల్గొన్నారు.

తేజాపూర్‌లో ఎమ్మెల్యే ప్రచారం



ఆదిలాబాద్ రూరల్ మండలంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-నేరడిగొండ

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా చివరి రోజు మండలంలోని తేజాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కు తరపున ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యేను గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసి ఆత్రం సక్కును భారీ మెజారిటీతో గెలిపించాలని విన్నవించారు. ప్రజ సమస్యలు తనకు తెలుసాని, ఎంపీ అభ్యర్థి గెలుపొందిన తరువాత వాటిని పరిష్కరించేలా బాధ్యత తీసుకుంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, వీడీసీ చైర్మన్ రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఆదిలాబాద్ రూరల్ : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ఆ పార్టీ నాయకులు ధీమావ్యక్తం చేశారు. శనివారం పార్టీ అభ్యర్థి ఆత్రం సక్కు తరపున మండలంలోని ఆదివాసీ గూడాలు, తాండల్లో నాయకులు కోతాపెల్లి సంతోష్, కుమ్ర రాజు, గేడాం రాము, రాథోడ్ అంకుష్‌ల నాయకత్వంలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు విజ్జగిరి నారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రెండు ఒకే గూటి పక్షులని, ప్రజల అభివృద్ధిని ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు. ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు ఓటుతో బుద్ధిచెబుతూ కారు గుర్తుపై ఓటువేసి ఆత్రం సక్కును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్రం సక్కును గెలిపించండి



నవతెలంగాణ-ముథోల్

ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని మాజీ జెడ్పీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ అన్నారు. మండలంలోని ఆష్ట, బ్రహ్మన్‌గావ్, గన్నోర, విట్టోలి తదితర గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ సర్కారు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి గడపగడపకు వెళ్లి ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు, రూ.2లక్షల రుణమాఫీ గురించి అబద్దాలు చెప్పి ఓట్లు వేయించుకున్నారని ఆరోపించారు. ఇప్పుడు రేవంత్‌రెడ్డి ఆగస్టులో రుణమాఫీ చేస్తానని చెబుతున్నాడని, అది కూడా ఉత్తమాటేనని తెలిపారు. అప్పటి వరకు సర్పంచ్, ఎంపిటిసిల ఎన్నికలు కూడా అయిపోతాయని, ఎన్నికల కొరకే రుణమాఫీ అంటున్నాడని ఆరోపించాడు. ఈ కార్యక్రమంలో ముథోల్ ఎంపీటీసీ గంగాధర్, నాయకులు అశోక్, విఠల్ పాల్గొన్నారు.

ఆత్రం సుగుణను గెలిపించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

ఆదిలాబాద్ సమస్యల పరిష్కారానికి అండగా నిలిచే ఆడబిడ్డ ఆత్రం సుగుణక్కను గెలిపించి పార్లమెంటుకు పంపుదామని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారం శనివారం ముగిసింది. చివరి రోజు మావల గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొని ప్రజలకు కాంగ్రెస్ పార్టీ 5 న్యాయ్ అంశాలపై, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ఆరు గ్యారెంటీల అమలుపై వివరించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలను కలిసి కాంగ్రెస్ పార్టీకి ఓటువేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ దాదాపు నెల రోజులుగా కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం ఇంటింటా ప్రచారం చేపట్టడం జరుగుతోందని, రాష్ట్రంలో మాదిరిగానే కేంద్రంలో సైతం కాంగ్రెస్ పార్టీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. మొట్టమొదటిసారిగా పార్లమెంటు పరిధిలో మహిళకు టికెట్ కేటాయించడంపై మహిళల నుండి విశేష స్పందన లభిస్తోందని, మహిళలంతా కాంగ్రెస్ వైపే ఉన్నారని అన్నారు. కేంద్రంలో బిజెపి జూటా ప్రభుత్వాన్ని గద్దెదించే రోజులు తొందరలోనే ఉన్నాయని తెలిపారు. రైతులు, యువత, మహిళలు 100 రోజుల ప్రజా పాలనపై, ఆరు గ్యారెంటీల అమలుతో ఎంతో సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. మే 13న జరిగే పోలింగ్‌లో చేతి గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజార్టీతో ఆత్రం సుగుణక్క ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, దొగ్గలి గంగయ్య, గాలిపెల్లి నాగన్న, వెంకటేష్, శ్రీను, అడెల్లు, బాలకృష్ణ, అనిల్, ప్రశాంత్, మునీర్ ఖాన్, గంగన్న, హక్కీ, సంగీత, అరుణ, పద్మ పాల్గొన్నారు.

నేడు ట్రాఫిక్ ఆంక్షలు

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

పట్టణంలోని టీటీడీసీ కేంద్రంలో ఆదివారం ఈవీఎంల పంపిణీ కార్యక్రమం ఉన్నందున పట్టణంలోని ఐలవ్ ఆదిలాబాద్ సెల్ఫీ పాయింట్ నుండి మావల పోలీస్ స్టేషన్ వరకు ఉన్న రోడ్డుపై ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని ట్రాఫిక్ సీఐ ప్రణయ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం ఉదయం నుండి రాత్రి వరకు సామాన్య ప్రజలకు అనుమతులు లేవని, ప్రజలందరూ పట్టణంలోని అంతర్గత రోడ్లను వాడలని సూచించారు. కేఆర్‌కే కాలనీవాసులు తిరుమల పెట్రోల్ బంక్ మీదుగా ఉన్న దారిని వాడుకోవాలని తెలియజేశారు. హ్యాండీక్యాప్ కాలనీ, ఆర్ఆర్ నగర్ వాసులు సరస్వతీ నగర్ మీదుగా ఉన్న దారులను వాడుకోవాలని సూచించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
కుమురంభీం ఆసిఫాబాద్
ఆదివారం | మే 12, 2024 | www.navatelangana.com

మహిళా పోలింగ్ కేంద్రాన్ని ముస్తాబు చేయాలి

నవతెలంగాణ-కెరమెరి



మహిళా పోలింగ్ కేంద్రాన్ని రంగురంగులతో ముస్తాబు చేయాలని డీపీఓ భిక్షపతి గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని కెస్లాగూడ గ్రామంలో ఏర్పాటు చేసిన మహిళా పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డీపీఓ మాట్లాడుతూ ఈ పోలింగ్ కేంద్రంలో మహిళ ఎన్నికల సిబ్బంది మాత్రమే విధులు నిర్వహించనున్నారని తెలిపారు. మహిళ ఎన్నికల సిబ్బందితో పాటు ఓటు వేయడానికి వచ్చే ప్రజలకు తాగు నీరు, నీడ ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయనతో పాటు పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ ఉన్నారు.

జిల్లా కేంద్రంలో అంబలి పంపిణీ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలో శనివారం వారసంత సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఉబేద్ బిన్ యహీయా తన సొంత ఖర్చులతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్ వద్ద అంబలి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం వారసంతకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు వస్తారన్నారు. వారి సౌకర్యార్థం అంబలి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వేసవి పూర్తయ్యే వరకు అంబలి పంపిణీ కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కార్యదర్శి పుల్లూరు శంకర్, డైరెక్టర్ నాంపల్లి శంకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలువేరు వెంకన్న, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అహమ్మద్ బిన్ అబ్దుల్లా, నాయకులు సయ్యద్ నిసార్, అబ్దుల్లా ఫైజా, నవాబ్, మాస్ పాల్గొన్నారు.



మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని డీసీసీ అధ్యక్షులు కె.విశ్వప్రసాద్ నివాసంలో రాష్ట్ర మంత్రి సీతక్క సమక్షంలో బీజేపీకి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి మంత్రి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత ఉంటుందని మంత్రి తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అనేక మంది పార్టీలో చేరుతున్నారని, రానున్న రోజుల్లో ఇది మరింత పెరుగుతుందన్నారు. పార్టీలో చేరిన వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు మద్దెల శ్రీధర్‌తో పాటు చిరకుంట మాజీ ఉప సర్పంచ్ మద్దెల సత్యనారాయణ, తిరుపతి, కొసర గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీలు ఇస్లావత్ రఘునాథ్, అజ్మీరా విలాస్, 50 మందికి పైగా నాయకులున్నారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జి అజ్మీర శ్యాంనాయక్, నాయకులు గాదవేణి మల్లేష్, బాలేష్ గౌడ్, సేండే దత్తు, ఆసిఫ్, వైరగరే ప్రతాప్, శ్యామ్ రావు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి



నవతెలంగాణ-వాంకిడి

ఆదిలాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ అజయ్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శివకేశవ నగర్, కేబీనగర్, అంబేద్కర్ నగర్, జగ్జీవన్‌రావు వాడల్లో ప్రచారం నిర్వహించారు. జిల్లాలోని అభ్యర్థులే ఆదిలాబాద్ పార్లమెంట్ ఎంపీగా నిలబడుతున్నారని, మొదటిసారిగా తూర్పు జిల్లా నుండి ఆత్రం సక్కు పోటీ చేస్తున్నారన్నారు. రైతు కుటుంబాల్లో వెలుగులు నింపాలంటే, రైతుల గొంతు వినిపించాలంటే ప్రశ్నించే గొంతు ఆత్రం సక్కును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తుకారాం, బౌద్ధ మహాసభ అధ్యక్షుడు అశోక్, బీఆర్ఎస్ యువజన సంఘం అధ్యక్షుడు లోకేష్, రామగిరి కమలాకర్, అశితోశ్, సంతోష్, రోహిదాస్ పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

- పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ : ఎస్పీ గౌస్ ఆలం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పార్లమెంటు ఎన్నికలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ గౌష్ ఆలం తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బందికి అవగాహన కల్పించడానికి పోలీస్ అధికారులతో శనివారం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో 599 పోలింగ్ ప్రాంతాలు, అందులో 783 పోలింగ్ బూత్‌లు ఉన్నట్లు తెలిపారు. పోలింగ్ లొకేషన్‌లు 87 రూట్ల వద్ద, రిసెప్షన్ సెంటర్ల వద్ద, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద, ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాలలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఎన్నికల విధులలో పాల్గొంటున్న సిబ్బందికి చేయవలసిన విధులపై ముందుగానే తెలియజేయాలన్నారు. ప్రతి ఒక్కరి వద్ద సంబంధిత రూట్ మొబైల్ వాహనం అధికారి, ఉన్నతాధికారుల నంబర్లను తెలియజేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వంద మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్లో, మావోయిస్టు ప్రభావిత పోలింగ్ స్టేషన్లలో, ఈవీఎం స్ట్రాంగ్ రూముల వద్ద కేంద్ర బలగాలతో పహారాను నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పోలింగ్‌కు 48 గంటల ముందు చేయవలసిన కార్యచరణపై అధికారులకు సూచనలు ఇచ్చారు. జిల్లా వ్యాప్తంగా సిబ్బంది ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహిస్తూ ఎటువంటి డబ్బు, మద్యం, ఇతర బహుమతి వస్తువులు అక్రమ రవాణా జరగకుండా చూడాలన్నారు. పోలింగ్ సెంటర్ల వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది ప్రజలను క్యూలైన్లలో ఉండే విధంగా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రంలోనికి మొబైల్ ఫోన్లు, వాటర్ బాటిల్స్, ఇంక్, పెన్, మంటను కలిగించే వస్తువులకు అనుమతి లేదని తెలియజేశారు. ఎన్నికల బందోబస్తులో దాదాపు 1100 జిల్లా పోలీసులు, 400 ఇతర శాఖలకు సంబంధించిన పోలీసులు, 27 సెక్షన్ల కేంద్ర బలగాలు, 15 సెక్షన్ల స్పెషల్ పోలీసులు పాల్గొన్నట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు సమైజాన్‌రావు, బి.సురేందర్‌రావు, డీఎస్పీలు జీవన్‌రెడ్డి, పోతారం శ్రీనివాస్, ప్రకాష్, సురేందర్‌రెడ్డి, సిహెచ్ నాగేందర్, హసీబుల్లా, జిల్లాలోని సిఐలు, ఎస్సైలు, రిజర్వ్ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమం సాధ్యం

- రాష్ట్ర మంత్రి సీతక్క

నవతెలంగాణ-ఆసిఫాబాద్

కాంగ్రెస్‌తోనే పేద ప్రజల సంక్షేమం సాధ్యమవుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో చివరి రోజు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ గతంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలలో ఐదింటిని అమలు చేసినట్లు తెలిపారు. గతంలో ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ గెలిచిన ఐదేండ్లలో నియోజకవర్గానికి ఏమి చేయలేదన్నారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఆత్రం సుగుణను గెలిపించాలని కోరారు. అంతకు ముందు డీసీసీ అధ్యక్షుని ఇంటి వద్ద నుండి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ చౌక్ మీదుగా పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగింది. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి శ్యాంనాయక్, మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్, నాయకులు మంగ, ఆసిఫ్, గుండా శ్యామ్, జమీర్, అబ్బు, అసద్ పాల్గొన్నారు.

బెజ్జూరు : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సుగుణక్కను గెలిపించాలని ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగింది. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ శ్రీవర్ధన్, మండల అధ్యక్షుడు భూస శంకర్, నాయకులు డోకె వెంకన్న, పుల్లూరి సతీష్, నాహీర్ అలీ, మహేష్, జావిద్ అలీ, జావిద్ హుస్సేన్, మండలంలోని మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వాంకిడి : మండలంలోని తమేళ గ్రామంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి శ్యాంనాయక్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణ తరపున ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని వివరిస్తు ఓట్లను అభ్యర్థించారు. ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

రెబ్బెన : పార్లమెంట్ ఎన్నికల్లో ఆదిలాబాద్ నియోజకవర్గంలో సీపీఐ బలపరుస్తున్న ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని గుర్తింపు సంఘం గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి, గోలేటి సీపీఐ పట్టణ కార్యదర్శి మారం శ్రీనివాస్ కోరారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం గద్దె దిగితేనే కార్మికుల హక్కులకు రక్షణ ఉంటుందన్నారు. పోరాడి సాధించిన 44 చట్టాలను 4 కోడులుగా మార్చి కార్మిక వర్గానికి అన్యాయం చేసిందన్నారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం హక్కుల సాధన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. హామీలు నెరవేర్చడానికి, బీజేపీకి బుద్ధి చెప్పాడానికి కాంగ్రెస్ ఎంపీలను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల సహాయ కార్యదర్శి జగ్గయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాయల నర్సయ్య, ఏఐటీయూసీ ఆర్గనైజింగ్ కార్యదర్శిలు జూపాక రాజేష్, కే కిరణ్, కాంటాక్ట్ కార్మిక సంఘం బ్రాంచ్ కార్యదర్శి చల్లూరి అశోక్, సహాయ కార్యదర్శి అశోక్, యూనియన్ నాయకులు అల్లాడికోటి, దేవరకొండ దివాకర్, పుట్ట శీను, పుట్ట అంజయ్య, నాదం రవి, షమీ, వేణుగోపాల్, శంకర్, గడ్డం రమేష్, శంకర్, సురేష్, పాల్గొన్నారు.



ఆసిఫాబాద్ : బైక్ ర్యాలీలో మంత్రి సీతక్క, పార్టీ కార్యకర్తలు

ఆదరించండి..అభివృద్ధి చేసి చూపిస్తాం

- జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క



నవతెలంగాణ-కెరమెరి

ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఆత్రం సుగుణకు ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తామని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. నిరుపేద ఆదివాసీ మహిళకు అవకాశం కల్పిస్తే ఉమ్మడి జిల్లా అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతుందన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలోని మాలీవాడలో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసేదే చెప్తుంది, చెప్పేదే చేస్తుందన్నారు. ఈ ప్రాంత సమస్యలపై నిరంతరం పోరాటం చేసే ఆత్రం సుగుణను హస్తం గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించి చట్ట సభల్లో పంపాలన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే ఐదు న్యాయాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తామన్నారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేస్తామన్నారు. దేశం, రాష్ట్రంలో పోరాట యోధుడిగా ప్రజల సమస్యలు తెలిసిన నాయకుడు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే రాజ్యాంగం, పేదల హక్కులు రక్షించబడతాయని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు మాయమాటలు చెప్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నాయని వారి మాటలను ప్రజలు నమ్మవద్దన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షుడు కోకిరాల విశ్వప్రసాద్ రావు, సీనియర్ నాయకులు రాథోడ్ శేషారావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మునీర్ హైమ్మద్, మండల అధ్యక్షుడు ఆత్రం కూసుంబ్ రావు, యూత్ మండల అధ్యక్షుడు దండుగుల శ్రీనివాస్, నాయకులు కూటికెలా వెంకటస్వామి, లింబరావు, జల్పత్ రావు, తులసిరాం, తిరుపతి, నగేష్, కిషన్, మోతిరాం, దండుగుల ఎల్లప్ప, రౌఫ్, సోమా, రవి, ధర్మసింగ్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎన్నికల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

- అదనపు కలెక్టర్ దీపక్ తివారి



సూచనలు చేస్తున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారీ

నవతెలంగాణ-కాగజ్‌నగర్

ఈనెల 13న జరగనున్న పోలింగ్ డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ సిబ్బంది, ప్రిసైడింగ్ అధికారులు సమర్పించే వివరాలను జాగ్రత్తగా పరిశీలించాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. పట్టణంలోని జవహర్ నవోదయ పాఠశాల సమావేశ మందిరంలో కాగజ్‌నగర్ ఆర్డీఓ కాసబోయిన సురేష్‌తో కలిసి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ సిబ్బందితో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి వివరాలను స్పష్టంగా నమోదు చేయాలన్నారు. ఈ నెల 12న ఉదయం పోలింగ్ విధులకు హాజరయ్యే సిబ్బంది రిపోర్ట్ చేయడానికి వీలుగా 40 కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ సిబ్బంది తమ సెక్టార్ అధికారి దగ్గర రిపోర్ట్ చేయల్సి ఉంటుందని, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు మినహా మిగిలిన సామాగ్రి సెక్టార్ అధికారి ఆధ్వర్యంలోని సిబ్బంది పోలింగ్ సిబ్బందికి అందిస్తామన్నారు. పోలింగ్ అనంతరం విధులు ముగించుకొని వచ్చిన తర్వాత రిసెప్షన్ సెంటర్‌కి చేరుకునే సిబ్బంది ఈవీఎంలతో పాటు అత్యంత ముఖ్యమైన డాక్యుమెంట్లు అకౌంట్ ఆఫ్ ఓట్స్, ప్రిసైడింగ్ అధికారి డైరీ, మాక్ పోల్ సర్టిఫికెట్‌లను సమర్పించడానికి వీలుగా 12 కౌంటర్లను ఏర్పాటు చేశామన్నారు. ఒక సెక్టార్ అధికారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలలోని సిబ్బంది వివిధ కౌంటర్లలో పోలింగ్ సామాగ్రి సమర్పించే విధంగా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. సమావేశంలో మండలాల తహసీల్దార్లు, డిప్యూటి తహసీల్దార్లు, మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

- ఎస్పీ సురేష్ కుమార్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఈనెల 13న నిర్వహించే లోక్‌సభ ఎన్నికలకు బందోబస్తు ఏర్పాట్లను పూర్తి చేశామని ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్పీ సురేష్ కుమార్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని పీటీజీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసులకు పలు సూచనలు సలహాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికలకు సర్వం సిద్ధం చేశామని తెలిపారు. స్వేచ్ఛ, శాంతియూత వాతావరణంలో ఎన్నికల జరిగేలా ప్రతిష్ఠ భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు వజ్రాయుధమని ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రశాంత వాతావరణం కల్పించినట్టు తెలిపారు. పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని భద్రత ఏర్పాట్లు చేశామని తెలియజేశారు. అనంతరం బందోబస్తు నిమిత్తం వివిధ ప్రాంతాల నుండి జిల్లాకు వచ్చిన పోలీసులకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఎస్పీ ప్రభాకర్ రావు, డీఎస్పీ సదయ్య, సీఐ సతీష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పోడు భూములకు శాశ్వత పరిష్కారానికి కృషి

- కార్యకర్తలు సైనికల్లా పనిచేయాలి
- సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు

నవతెలంగాణ-బెజ్జూరు

సిర్పూర్ నియోజకవర్గంలోని పోడు భూములకు శాశ్వత పరిష్కారం చూపుతానని, బీజేపీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. శనివారం ఎంపీ ఎన్నికల ముగింపు సందర్భంగా మండల కేంద్రంలో ఎస్‌సీ ఫంక్షన్‌హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పోడు భూముల సమస్య శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పార్లమెంటరీ ఎన్నికల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థి నగేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎస్సీల వర్గీకరణ బీజేపీతోనే సాధ్యమవుతుందన్నారు. బెజ్జూరు పురుషోత్తంరావు అడ్డాని, ఇక్కడి నుండి మెజార్టీ రావాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కల్లిబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారన్నారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మద్దన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీలు ఇచ్చి నేటికి పూర్తిస్థాయిలో అమలుచేయలేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. వంద రోజుల్లో రూ.100 కోట్ల అభివృద్ధి చేసినట్టు వివరించారు. తాను వ్యాపారులతో కుమ్మక్కైనట్టు కాంగ్రెస్ నాయకులు చేస్తున్నా ఆరోణల్లో ఎలాంటి వాస్తవం లేదన్నారు. మండల కేంద్రంలోని రంగనాయక గుడిలో కాంగ్రెస్ నాయకులు దమ్ముంటే నిరూపించాలని సవాల్ విసిరారు. మాలీ సంఘం నాయకులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంత సత్యనారాయణ, బెజ్జూరు మాజీ జెడ్పీటీసీ పాల్వాయి సుధాకర్‌రావు, బీసీ సెల్ అధ్యక్షుడు చప్పిడి సత్యనారాయణ, మాజీ ఎంపీపీలు కోండ్ర మనోహర్‌గౌడ్, కొప్పుల శంకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కోండ్ర బ్రహ్మయ్య, మండల అధ్యక్షుడు బాలకృష్ణ, తేలి బాపు, శ్రావణ్‌రావు, కుమ్మరి, భాస్కర్ రాజు, సామల తిరుపతి, నీలేష్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు

శ్రీ చౌడేశ్వరి మాతా ధ్యాన మందిరం ప్రారంభం



నవతెలంగాణ-బెజ్జూరు

మండల కేంద్రంలో దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం శ్రీ చౌడేశ్వరి మాత ధ్యాన మందిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో దేవాంగ సంక్షేమ సంఘం గౌరవధ్యక్షుడు బెనికి శ్యాంసుందర్, నాగుల రవికుమార్, అధ్యక్షుడు పొలాస శేఖర్, కమిటీ సభ్యులు నాగుల రాజమౌళి, చంద్రమౌళి, గోరంట్ల చంద్రమౌళి, మండిగ మహేష్, మాడ శంకర్, గోరంట్ల బాపు, రాపెల్లి సమ్మన్న పాల్గొన్నారు.

ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరేస్తాం : ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మీ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

పార్లమెంట్ ఎన్నికల్లో గులాబి జెండాను ఎగరవేస్తామని ఎమ్మెల్యే కోవ లక్ష్మి ధీమా వ్యక్తం చేశారు. శనివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కు గెలుపు ఖాయమైందన్నారు. రాష్ట్రంలో పది సంవత్సరాల పాటు సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమానికి ప్రజలు ఇప్పటికి మద్దతు ఇస్తున్నారన్నారు. ప్రచారంలో భాగంగా ఎక్కడి వెళ్లిన బీఆర్ఎస్‌పై రైతులకు, సామన్య ప్రజలకు ఉన్న ప్రేమను వెల్లబుచ్చారని తెలిపారు. పల్లెల్లో, పట్టణాల్లో ఇప్పటికి కేసీఆర్ చేసిన పనులపై చర్చ జరుగుతుందన్నారు. కేంద్రంలో గళమెత్తే నాయకులను పంపించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే పార్లమెంట్‌లో బీఆర్ఎస్ ఎంపీలు గళమెత్తాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ పార్టీకి ఉన్న ఆదరణ చూసి కాంగ్రెస్ కంగారు పడుతుందన్నారు. బీజేపీ పూర్తిగా మతతత్వ పార్టీగా పేరుగాంచిందని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో సింగల్ విండో చైర్మన్ అలీ బిన్ అహమద్, పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్, ప్రధాన కార్యదర్శి సలాం, నాయకులు భీమేష్, రవి, సుగుణాకర్, అశోక్, బలరాం పాల్గొన్నారు.

మే 13, జూన్ 4న వేతనంతో కూడిన సెలవు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా ఈ నెల 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ రోజున భారత్ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వేతనంతో కూడిన సెలవుగా మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలకు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ నిర్వహణకు అవసరమైన సామాగ్రి సమకూర్చడం, అమర్చడం ఇతర పనులకు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన విద్యా సంస్థలు, కళాశాలలు, కార్యాలయాలకు పోలింగ్ ముందు రోజు 12న వేతనంతో కూడిన సెలవు మంజూరు చేశామన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే ఆ సంస్థలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మాలీ కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర మంత్రి సీతక్క హామీ

నవతెలంగాణ-రెబ్బెన

మాలీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు మంత్రి సీతక్క హామీ ఇచ్చారని మాలీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నగోపే శంకర్ అన్నారు. కార్పొరేషన్ హామీ మేరకు కాంగ్రెస్ అభ్యర్థి తరపున మండలంలోని మండలంలోని గంగాపూర్, పుంజుమేర గూడ, పాసిగాం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ డివిజన్ అధ్యక్షులు గుర్నులే మెంగాజి, రాష్ట్ర ముఖ్య సలహాదారులు గంటుమేర, జిల్లా యువజన సంఘ నాయకులు మోర్లే తిరుపతి, గంగాపూర్ పటేల్ లెందుగురే ఇస్తారి, పాసిగాం పటేల్ నికోడే చుక్కయ్య నాయకులు జయరాం, కిషన్, వడై నగేష్ పాల్గొన్నారు.

జిల్లాలో మద్యం దుకాణాలు మూసివేయాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శనివారం సాయంత్రం నుండి సోమవారం పోలింగ్ పూర్తయ్యే వరకు జిల్లాలోని మద్యం దుకాణాలను మూసివేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోలింగ్ రోజు సాయంత్రం 4గంటల వరకు, కౌంటింగ్‌లో భాగంగా జూన్ 4న కౌంటింగ్ పూర్తయ్యే వరకు మూసివేయాలన్నారు. ఎన్నికల నిర్వహణ ప్రశాంతంగా జరిగే విధంగా అందరూ సహకరించాలన్నారు.

నవతెలంగాణ
మంచిర్యాల
ఆదివారం | మే 12, 2024 | www.navatelangana.com

కాళోజీ గ్రంథాలయంలో అన్నదానం

నవతెలంగాణ-తాండూరు



బెల్లంపల్లి పట్టణంలోని కాళోజీ గ్రంథాలయంలో ప్రభుత్వ ఉద్యోగాలకు సంసిద్ధం అవుతున్న నిరుద్యోగ యువతి యువకులకు ఉచిత అన్నదాన కార్యక్రమము నిర్వహించారు. 17వ రోజు వెంకట కృష్ణారెడ్డి సహయ సహకారలతో మాజీ కౌన్సిలర్ వంశీ కృష్ణారెడ్డి, పద్మరెడ్డి జ్ఞాపకార్థంగా అమ్మ ఒడి ఎన్జీఓ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల మధుకర్ అమ్మ ఒడి అన్నదాత ప్రాజెక్ట్ బ్రాంచి మేనేజర్ సభ్యులు హనుమాండ్ల సువర్ణ, మల్లక్క, నారాయణ, గన్నెవరం తిరుమలచారి, దాసరి లక్ష్మణ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

నవతెలంగాణ-లక్షెట్టిపేట



పట్టణంలోని ఉత్కూర్ రమ్య ఆస్పత్రి ఎదురుగా శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాంధి నగర్‌కు చెందిన ఎలగందుల చంద్రమౌళి(58) మృతి చెందాడు. తనకు రెండు వ్యాన్లు ఉండగా వాటిని బాలాజీ రైస్ మిల్లులో రోజు పెడతాడు. తన వ్యాన్లను చూసుకొని స్కూటీ నడుపుకుంటు రోడ్డు దాటుతుండగా ఎదురుగా రాయల్ ఎన్ఫీల్డ్ బైకుపై ఉత్కూర్ చౌరస్తా నుంచి మంచిర్యాల వైపు వెళ్తున్న ముల్కల్ల ప్రశాంత్ అనే వ్యక్తి స్కూటీని ఢీకొట్టడంతో తీవ్రగాయాలు కాగా మంచిర్యాల ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మతునికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. పెద్దకొడుకు ఎలగందుల సంతోష్ పిర్యాదు మేరకు ఎస్సై చంద్రకుమార్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అంబులెన్సులకు ఏసీ సదుపాయం కల్పించాలి



నవతెలంగాణ-రామకష్ణాపూర్

మందమర్రి పరిధిలోని అన్ని డిస్పెన్సర్ అంబులెన్సులకు ఏసీ సదుపాయాలు కల్పించాలని హెచ్ఎంఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సింగరేణి ఏరియా ఆసుపత్రి డీవైసీఎంఓ ఉషాకు హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు తెలుపుతూ తీవ్రమైన జబ్బులతో కాని రోడ్డు, గనుల ప్రమాదం వల్ల కానీ రెఫరల్‌కు హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ తదితర ప్రాంతాలకు తీసుకెల్తున్నప్పుడు చికిత్స నిమిత్తం సంబంధిత కార్మికులను పంపించవలసి ఉంటుంది కాబట్టి అట్టి అంబులెన్స్ లకు ఏసి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియాలో హెచ్ఎంఎస్ ఉపాధ్యక్షులు జె శ్రీనివాస్, నాయకులు వెల్డి సుదర్శన్, రామస్వామి, ముకేశ్ ఉన్నారు.

కాంగ్రెస్ అంటేనే కరువు పాలన

● బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్ నాయక్



నవతెలంగాణ-జన్నారం

కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు పేదలకు చేసింది ఏమీ లేదని, ఆ రెండు పార్టీలు, కాంగ్రెస్ అంటే కరువు అని, బీజేపీ అంటే మతోన్మాద పార్టీ అని, ఆ రెండు పార్టీలకు ఓటు వేసి ప్రజలు మోసపోవద్దని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్ నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని, బంగారుతండా, హాస్టల్‌తండా, దేవుని గూడా, పొనకల్, సింగరాయపేట గ్రామాల్లో పర్యటించి, బీఆర్ఎస్ ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రాజారాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి సులువ జనార్దన్, జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ సూపర్ వినయ్ కుమార్, పొనకల్ సర్పంచ్ జక్కు భూమేష్, ఉపసర్పంచ్ బాలసాని శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి సిటీమల భరత్ కుమార్, జిల్లా నాయకులు ఫజల్ ఖాన్, తాళ్లపల్లి రాజేశ్వర్, కడారుల నరసయ్య, రాజు నాయక్, జంగం రవి, కేపే నరసింహులు, మురళి పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల అందజేత

● ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



నవతెలంగాణ-జన్నారం

లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని ఉపాధి హామి కూలీలకు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అదేవిదంగా మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని ఇంధన్ పెల్లి గ్రామం నుంచి మర్రిగూడ, రేండ్లగూడ, తొమ్మిది గుడిసెల పల్లె, జన్నారం పట్టణం మీదుగా రాంపూర్ వరకు, ద్విచక్ర వాహనాలపై, ర్యాలీ నిర్వహిస్తూ, ఆదిలాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కూకటికారి శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షుడు గుగులావత్ రవి, కనాక వెంకటేష్, కోవ భూమయ్య, చిందం చంద్రయ్య, కోవా శాంతయ్య, గుండె లచ్చన్న, నరసయ్య, నాడెం రవి, శంకరయ్య పాల్గొన్నారు.

ఆర్కే-8 డిస్పెన్సరీలో అంతర్జాతీయ నర్సస్ డే

నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-8 డిస్పెన్సరీలో అంతర్జాతీయ నర్సస్ డే ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఫ్లోరిన్స్ నైటింగేల్ జన్మదినం పురస్కరించుకొని ప్రపంచవ్యాప్తంగా నర్సస్ డే నిర్వహిస్తారని, అందులో భాగంగా శ్రీరాంపూర్ కాలనీలోని ఆర్కే-8 డిస్పెన్సరీలో నర్సస్ డే చేయడం చాలా సంతోషకరమని, అలాగే నర్స్ పనిచేస్తున్న ప్రతి మహిళ అభినందనీయులని అన్నారు. వీరు వ్యాధిగ్రస్తులను ఎల్లవేళలా రక్షిస్తూ వారి ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తారని, అలాగే ప్రపంచ వ్యాప్తంగా కరోనా సమయంలో అనేక కోట్ల మంది కరోనా బారిన పడినప్పుడు వారికి సేవలందించి ఎంతో మందిని కాపాడిన నర్సులు అభినందనీయులని తెలిపారు. ఈ సందర్భంగా ఫ్లోరెన్స్ నైటింగేల్‌కి నివాళులర్పించి, కేక్‌ని కట్ చేసి నస్పూర్, ఆర్కే-8 డిస్పెన్సరీలో పనిచేస్తున్న నర్సులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, ఎస్‌ఓ టు జీఎం వి పురుషోత్తమ రెడ్డి, ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్, డీజీఎం పర్సనల్ పి అరవింద రావు, డీవై సీఎంఓ డాక్టర్ పి రమేష్ బాబు, ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ హనుమాన్ గౌడ్, డాక్టర్ వైద్య మురళీధర్, డాక్టర్ వేదవ్యాసు, ఇతర వైద్యులు సిబ్బంది, నర్సులు పాల్గొన్నారు.

ఎంపీ ఎన్నికలకు సర్వం సిద్ధం

● రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్



నవతెలంగాణ-నస్పూర్

శాంతియుత వాతావరణంలో ఎంపీ ఎన్నికలు నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ తెలిపారు. శనివారం రామగుండం కమిషనరేట్‌లో పార్లమెంట్ ఎన్నికలపై మీడియాతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతను ఉపయోగించి ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో కేంద్ర పారా మిలిటరీ దళాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందనన్నారు. పారదర్శకం నిష్పాక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశామనన్నారు. ఎన్నికల కోడ్ అమలు రోజు నుండి ప్రేరేపిత ఎన్నికల నిర్వహణలో భాగంగా ఇప్పటి వరకు రూ.1,79,23,892 నగదు, రూ 81,02,691 విలువగల 1.042 కేజీల బంగారం, 6.734 కేజీల వెండి, రూ.4,17,775 విలువగల 11.211 కేజీ ల గంజాయి, రూ.15,03,069 విలువచేసే 2845.73 లీటర్ల మద్యం,23 కేజీల పటిక, 22 కేజీల బెల్లం స్వాధీనపరుచుకున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ నిబంధన ప్రకారం 1441 మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. పెట్రోలింగ్ పార్టీలు, క్విక్ రియాక్షన్ విభాగాలు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రవర్తన నియామవళిని పటిష్టంగా అమలు చేయడానికి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎల్డబ్ల్యుఈ ప్రభావిత, క్లిష్టమైన పోలింగ్ లొకేషన్ ఉన్న ప్రాంతాల్లోని ప్రజలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, ఏఆర్ ఏసీపీలు ప్రతాప్, సురేంద్ర పాల్గొన్నారు.



13న ఓటు హక్కు కచ్చితంగా వినియోగించుకోవాలి

● అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్



5కె రన్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్ మోతిలాల్, డీఆర్‌డీఓ కిషన్

నవతెలంగాణ-నస్పూర్

లోక్‌సభ ఎన్నికలు-2024లో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి మే 13న జరుగనున్న పోలింగ్ రోజున జిల్లాలోని చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్లలోని అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు ఖచ్చితంగా వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తా నుంచి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వరకు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి, స్వీప్ యాక్టివిటీస్ నోడల్ అధికారి కిషన్ ఆధ్వర్యంలో ఓటరు చైతన్యంపై చేపట్టిన 5కె రన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 13న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగనున్న పోలింగ్‌లో అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును ఖచ్చితంగా వినియోగించుకోవాలని, రాజ్యాంగం భారత పౌరులకు కల్పించిన ఓటు హక్కు వజ్రాయుధమని, ఎలాంటి తారతమ్యాలు లేకుండా ప్రతి ఒక్కరికి సమాన హక్కు కల్పించడం జరిగిందని తెలిపారు. దేశాభివృద్ధికి పాటు పడే సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకునే అవకాశం ఓటు హక్కు ద్వారా మాత్రమే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి కె.చిన్నయ్య, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి గంగారాం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గాప్రసాద్, ల్యాండ్ సర్వే ఏడీ శ్రీనివాస్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకుడు పోటు రవీందర్‌రెడ్డి, జిల్లా పశువైద్య, సంవర్ధశాఖ అధికారి వై రమేష్, మున్సిపల్ కమీషనర్లు మారుతి ప్రసాద్, సతీష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అమలు కాని హామీలు ఇచ్చింది

● మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు

నవతెలంగాణ-మంచిర్యాల



అమలు కాని హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. శనివారం మంచిర్యాల లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ వచ్చాక ప్రజలు తాగునీరు, సాగునీరు లేక అల్లాడుతున్నారని, సాగునీటి ప్రాజెక్టులు ఎండిపోయి ఎడారిగా మారాయని, సాగునీటి ప్రాజెక్టులు నిండితే రాష్ట్రానికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. ఫ్రీ బస్సు సౌకర్యం తప్ప ఇప్పటి వరకు ఏ హామీ అమలు చేయలేదని విమర్శించారు. ఓట్లు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ నాయకులకు లేదని తెలిపారు. బీఆర్ఎస్ హాయంలో ఇచ్చిన అన్ని అభివృద్ధి పథకాలను రద్దు చేస్తున్నారని, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే అన్ని పథకాలు రద్దు చేస్తారని తెలిపారు. సంక్షేమ పథకాలు కొనసాగాలి అంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. మంచిర్యాల నియోజకవర్గ అభివృద్ధికి రూ.100 కోట్లతో పనులు ప్రారంభిస్తే గెలిచాక కాంగ్రెస్ ఎమ్మెల్యే అవన్ని రద్దు చేశాడని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటే అని బీజేపీ అధికారంలోకి వస్తే మన సింగరేణిని అదాని, అంబానీలకు అప్ప జెప్పే ప్రయత్నం బీజేపీ చేస్తుందని తెలిపారు. రైతులు, విద్యార్థులు, సింగరేణి కార్మికులు పార్లమెంట్ ఎన్నికల్లో అప్రమత్తంగా ఉండి తమ ఓటును బీఆర్ఎస్‌కు వేసి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరారు. మంచిర్యాల పట్టాన అధ్యక్షుడు గాదె సత్యం పాల్గొన్నారు.

రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యం

● సింగరేణి సీ అండ్ ఎండీ బలరాం



నవతెలంగాణ-నస్పూర్

రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత సింగరేణి లక్ష్యమని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం అన్నారు. శనివారం శ్రీరాంపూర్ ఉపరితల గనిని ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే ఉపరితల గని క్వారీ, వ్యూ పాయింట్, పని ప్రదేశాలను ప్రత్యక్షంగా పరిశీలించి గని అధికారులతో, సిఆర్ఆర్, జీవీఆర్ ఓబి కాంట్రాక్టు కంపెనీ ప్రతినిధులతో చైర్మన్ ఓబీ తొలగింపు, బొగ్గు ఉత్పత్తి పై చర్చించారు. అనంతరం బలరాం మాట్లాడుతూ శ్రీరాంపూర్‌కు 2024-25 ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన ఓబి, బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాలను సాధించాలని, ఉపరితల గనులలో ఓబి కాంట్రాక్ట్ కంపెనీ వారు తమ రోజువారి ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి తగిన ప్రణాళికలు అమలుపరచాలని సూచించారు. రాబోవు వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని ముందు జాగ్రత్త చర్యలు అన్ని తీసుకోవాలని, క్వారీలో నీరు నిలవకుండా తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్త చర్యలను తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే వేసవికాలం దృష్టిలో ఉంచుకొని ఉపరితల గనులలో పనిచేస్తున్న ఉద్యోగులకు తగినన్ని ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఉపరితల గని విస్తీర్ణంకు 162.45 హెక్టార్ల అటవీ భూమిని స్వాధీన ప్రక్రియను వేగవంతం చేసి గనిని విస్తరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం పురుషోత్తమరెడ్డి, శ్రీరాంపూర్ గని ప్రాజెక్ట్ ఆఫీసర్ టి శ్రీనివాస్, గని ఇన్‌చార్జి మేనేజర్ శ్రీనివాస్, సర్వే అధికారి సంపత్ పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

● ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాహుల్

నవతెలంగాణ-తాండూర్



ఎన్నికల నిర్వహణకు పగడ్బందీ ఏర్పాట్లు చేసినట్టు బెల్లంపల్లి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అదనపు కలెక్టర్ రాహుల్ తెలిపారు. శనివారం నవ తెలంగాణతో మాట్లాడారు. బెల్లంపల్లి రెవెన్యూ సబ్ డివిజన్ పరిధిలో ఏడు మండలాల్లో మొత్తం 227 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 33 పోలింగ్ స్టేషన్లను సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లుగా, 9 నక్సల్ ప్రభావిత ప్రాంతాల పోలింగ్ స్టేషన్లుగా గుర్తించామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో సీఆర్పీఎఫ్ బలగాలను మొహరించామన్నారు. నియోజకవర్గంలోని 34 152 ,174, 195 పోలింగ్ కేంద్రాలను మోడల్ పోలింగ్ కేంద్రాలుగా ఏర్పాటు చేశామని తెలిపారు. బెల్లంపల్లి రెవెన్యూ సబ్ డివిజన్ పరిధిలో 30 మంది సెక్టోరల్ ఆఫీసర్లను నియమించామన్నారు. ఒక సెక్టోరల్ ఆఫీసర్ పరిధిలో 9 నుండి 11 పోలింగ్ కేంద్రాలు ఉంటాయని తెలిపారు. ఎన్నికల నిర్వహణ గాను 1190 మంది పోలింగ్ సిబ్బంది ఎన్నికలనిర్వహణలో పాల్గొంటారని తెలిపారు. స్థానిక పంచాయతీ అధికారులు ఎన్నికల సిబ్బందిక అన్ని వసతి సౌకర్యాలను సమకూర్చాలని తెలిపారు. ఎన్నికల సందర్భంగా 144 సెక్షన్ అమలులో ఉందన్నారు.

ఇండియా కూటమిని గెలిపించాలి



నవతెలంగాణ-జన్నారం

మతోన్మాద బీజేపీని ఓడించి ఇండియా కూటమిని గెలిపించాలని, ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎస్కే అబ్దుల్లా అన్నారు. శనివారం మండలంలోని ధర్మారం గ్రామంలో ఆదివాసీ బిడ్డ ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణక్క గెలుపును ఆకాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది సంవత్సరాల బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమీ నెరవేర్చలేదని, అబద్దాలతో కాలం గడిపారని ఏ ఒక్కరికి స్విస్ బ్యాంకు డబ్బులు రాలేదని, ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. అన్ని వస్తువుల ధరలు, పెంచి పెట్రోల్ డీజిల్ గ్యాస్ పేదలకు అందకుండా చేశాడన్నారు. విద్య, వైద్యం పేదలకు లేకుండా చేశారని ప్రజలకు వివరించారు. ఉపాధి హామీ పనిని ఎత్తేయడానికి బీజేపీ కుట్రలు చేస్తున్నారని, బడ్జెట్‌లో ఉపాధి నిధులు భారీగా తగ్గించారని, కనీస వేతనాలు ఇవ్వడం లేదన్నారు. పేదలకు ఒక్క ఇంటి నిర్మాణానికి సహాయం చేయలేదని అన్నారు. మోడీ ప్రభుత్వం భేటీ బచావో భేటీ పడావో నినాదం ఇచ్చిండు. కానీ మణిపూర్ మహిళలపై సామూహిక లైంగిక దాడులు జరిగితే ప్రధాని కనీసం స్పందించలేదని ఇలాంటి ప్రభుత్వాన్ని ఎన్నుకోవద్దని ప్రజలను కోరారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, దేశాన్ని అప్పుల పాలు చేశారని ప్రభుత్వరంగాన్ని ప్రయివేటు పరం చేసేందుకు కుట్ర జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మహిళా నాయకురాలు పరచ గిరిజాబాయి, గంగుబాయి ఉపాధ్యక్షుడు తొడసం హేమలత, గంగు పటేల్, టీఏజీఎస్ జిల్లా నాయకులు, అడయి శ్రీనివాసు, దుర్గం గంగాధర్ మాజీ సర్పంచ్ నెమలికొండ గోపి పాల్గొన్నారు.

కాసిపేటలో ఫ్లాగ్ మార్చ్



నవతెలంగాణ-కాసిపేట

కాసిపేట మండల కేంద్రంలో శనివారం కాసిపేట పోలీస్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, కాసిపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కాసిపేట అంబేద్కర్ చౌక్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు కేంద్ర బలగాలతో పాటు స్థానిక పోలీసులతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ ఓటు అనేది ప్రతి ఒక్కరి హక్కని, దానిని స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చెన్నూరులో కాంగ్రెస్ భారీ బైక్ ర్యాలీ



నవతెలంగాణ-జైపూర్

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చెన్నూర్ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు శనివారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి గడ్డం వంశీకృష్ణతో కలిసి చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణకు మద్దతుగా ఎమ్మెల్యేతో పాటు నియోజకవర్గం పరిధి వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణ పురవీధుల మీదుగా పట్టణ శివారు పెట్రోల్ బంకు వరకు బైక్ ర్యాలీ కొనసాగింది.

మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ-మంచిర్యాల

మంచిర్యాలలోని మాత శిశు ఆరోగ్య కేంద్రంలో వ్యక్తి మృతి చెందడం స్థానికం గా చర్చనీయ అంశంగా మారింది. వివరాల్లోకి వెళ్తే మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం బట్వాన్ పల్లికి చెందిన సంకురి సత్తయ్య(48) ఇంట్లో ఎవరు లేని సమయంలో శుక్రవారం మధ్యాహ్నం క్రిమి సంహారక మందు సేవించే అపస్మారక స్థితిలోకి వెళ్ళడంతో, గమనించిన కుటుంబ సభ్యులు మంచిర్యాల లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స అందించే క్రమంలో మంచిర్యాల లోని ప్రధాన ఆస్పత్రిలో సరి పడ సౌకర్యాలు లేక పోవడంతో మాత శిశు ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందించే క్రమంలో మృతి చెందాడని తెలిసింది. మంచిర్యాలలోని జనరల్ ప్రభుత్వ హస్పిటల్‌లో రోగికి చికిత్స అందించకుండా మాత శిశు కు తరలించడంపై స్థానికంగా పలు అభ్యంతరాలు ఎదురయ్యాయి. జరిగిన విషయంపై ప్రధాన జనరల్ హాస్పిటల్ సుపరిండెంట్ హరిశ్చంద్రరెడ్డిని వివరణ కోరగా గత రెండు రోజుల క్రితం ఉరుములు మెరుపులు, గాలి దుమారంతో వచ్చిన వర్షాలకు మంచిర్యాలలో గల జనరల్ హస్పటల్‌లో ఐసీయూ విభాగంలో ఉన్న వెంటిలేటర్, మానిటర్లు, ఆక్సిజన్ పైప్ లైన్, పవర్ సాకెట్‌లు పాడై పోయాయని, అందుకే రోగికి అత్యవసర చికిత్స కోసం తరలించినట్లు తెలిపారు. మృతునికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. మృతుడు కొడుకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పదేండ్లలో అన్ని రంగాల్లో అభివృద్ధి

నవతెలంగాణ-సిరికొండ



పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని రంగాలు అభివృద్ధి చెందాయని ఆ పార్టీ సీనియర్ నాయకుడు ఓరగంటి పెంటన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బడుగు బలహీన వర్గాలు మరింత అభివృద్ధి చెందుతున్న సమయాన మోసపూరితమైన హామీలతో కాంగ్రెస్ గద్దెనెక్కిందని, పార్లమెంట్ ఎన్నికల్లో సాధ్యం కాని హామీలతో ప్రజలను మోసం చేస్తోందని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎంపి అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇక్బాల్, రాజన్న, చందు, మల్లేష్, లస్మన్న, లతీఫ్ పాల్గొన్నారు.

ఎన్నికల్లో నిర్భయంగా ఓటేయ్యాలి

నవతెలంగాణ-సారంగాపూర్



ఈనెల 13న నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటేయ్యాలని ఎస్సై చంద్రమోహన్ అన్నారు. శనివారం సాయత్రం మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా 60 మంది పోలీసులతో కవాతు నిర్వహించారు. పోలింగ్ రోజు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత కల్పించామని చెప్పడానికి, ప్రజల్లో ధైర్యం నింపడానికి కవాతు నిర్వహించామని తెలిపారు. ప్రజలు ఎటువంటి భయాందోళనకు గురి కాకుండా స్వతంత్రంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై, పోలీసులు పాల్గొన్నారు.

బీజేపీని ఓడించి రాజ్యాంగాన్ని కాపాడాలి



నవతెలంగాణ-నస్పూర్

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ మాదిగ అన్నారు. శనివారం నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మాది హక్కుల దండోరా కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతును తెలుపుతూ పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. లెదర్ పార్కును పునరుద్ధరీకరించి అందులో ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెన్నూర్ శాసనసభ్యుడు వివేక్ వెంకటస్వామి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ స్పష్టమైన హామీ మేరకు మద్దతిస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రతి నియోజకవర్గ కేంద్రంతో పాటు మండలాల్లో మాదిగ భవన్‌లను కట్టిస్తామని హామీ ఇచ్చారన్నారు. మాదిగ రిజర్వేషన్ల కోసం పోరాడిన మందకృష్ణ మాదిగ మనువాదాన్ని ఆహ్వానిస్తున్నారని ఆరోపించారు. గతంలో నరేంద్ర మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బర్తరఫ్ చేయాలని పోరాటాలు చేసిన మందకృష్ణ మాదిగ ప్రస్తుతం ప్రధానిగా గెలిపించాలని కోరడం హాస్యాస్పదమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కడారి రమేష్, నస్పూర్ పట్టణ అధ్యక్షుడు అక్కపురం సమ్మయ్య, సీనియర్ నాయకులు రేగుంట లింగయ్య, జిల్లా కార్యదర్శి సుందిళ్ల సంతోష్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ బుల్లి బాబన్న, ఎంఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ వడ్లకొండ సంజయ్, నాయకులు అక్కపురం సాగర్ పాల్గొన్నారు.

వడ్ల కొనుగోళ్లు వేగవంతం చేయాలి



నవతెలంగాణ-తాండూర్


ప్రస్తుత వాతావరణ పరిస్థితులు నేపథ్యంలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని ఫుడ్ కార్పొరేషన్ సభ్యుడు పులగం తిరుపతి కోరారు. శనివారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో రైతు కల్లాలను సందర్శించారు. ప్రభుత్వం వడ్ల కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయనందున రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.

వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-నస్పూర్

వాతావరణ శాఖ సూచనల మేరకు వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) సబావత్ మోతీలాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతు సంక్షేమం దృష్ట్యా జిల్లాలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, ఐకెపి, ప్రాథమిక సహకార సంఘాల పరిధిలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 10 నుండి 16 వరకు వాతావరణ శాఖ సూచన మేరకు రాష్ట్రంలో తేలికపాటి నుండి ఒక మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని పేర్కొన్నారు. కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా నిర్వహించేందుకు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన వరి ధాన్యం తడవకుండా చర్యలు చేపట్టడంతో పాటు త్వరితగతిన ట్యాగింగ్ కలిగిన మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకొని నష్టాన్ని నివారించాలని తెలిపారు. రైతులు సందేహాల నివృత్తి, వివరాల కొరకు 6303928682 నెంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

చివరి రోజు బీఆర్ఎస్ ముమ్మర ప్రచారం



నవతెలంగాణ-లక్సెట్టిపేట

పట్టణంలోని 7,14 వార్డుల్లో బీఆర్ఎస్ నాయకుడు శంకర్‌రావు ఆధ్వర్యంలో శనివారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అలాగే కాంగ్రెస్ నాయకులు 6 గ్యారంటీలను అమలు చేయకుండా సీఎం రేవంత్‌రెడ్డి దేవుళ్ళ మీద ఒట్టు వేసి దొంగ ప్రమాణాలు చేస్తున్నారు. కాని రేవంత్ రెడ్డి మాటలను తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితి లేరని అన్నారు. బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేసి భారీ మేజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి సతీష్, శాతరాజు శ్రీనివాస్, అగ్గు రాజన్న పాల్గొన్నారు.

3వ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

- మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్

నవతెలంగాణ-నస్పూర్



ర్యాండమైజేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

లోక్‌సభ ఎన్నికలు-2024 నేపథ్యంలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలోని మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్లలో జరుగునున్న ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అవసరమైన పోలింగ్ సిబ్బంది 3వ విడత ర్యాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం కలెక్టర్ సమావేశ మందిరంలో పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావేష్ గుప్తా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనగా పోలింగ్ సిబ్బంది 3వ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికలలో భాగంగా మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ జరుగుతాయని, ఎన్నికలు సజావుగా సాగేందుకు జిల్లాలో చెన్నూర్, నియోజకవర్గంలో 227, బెల్లంపల్లి నియోజకవర్గంలో 227, మంచిర్యాల నియోజకవర్గంలో 287 మొత్తంగా 741 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 3అసెంబ్లీ సెగ్మెంట్లకు పోలింగ్ సిబ్బందిలో 888 మంది ప్రిసైడింగ్ అధికారులు, 888 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 1776 మంది ఇతర ప్రిసైడింగ్ అధికారులు, 95 మంది సూక్ష్మ పరిశీలకుల ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఉద్యోగులు తమకు కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, ఎన్నికల తహసీల్దార్ శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సునీల్, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పోలింగ్ రోజు బాధ్యతగా వ్యవహరించాలి

- రామగుండము సీపీ ఎం.శ్రీనివాసులు



మాట్లాడుతున్న రామగుండం సీపీ శ్రీనివాసులు

నవతెలంగాణ-మంచిర్యాల

ఎన్నికల విధుల్లో భాగంగా పోలింగ్ రోజు సిబ్బంది బాధ్యతగా మెలగాలని రామగుండం కమిషనర్ ఎం.శ్రీనివాస్‌లు అన్నారు. శనివారం మంచిర్యాల పట్టణంలోని ఎమ్ కన్వెన్షన్ హాల్‌లో ఎన్నికల రోజు విధులు నిర్వర్తించే రూట్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణే ప్రధాన లక్ష్యంగా అధికారులు సిబ్బంది ఎన్నికల విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఎన్నికల నిర్వహణ పట్ల, చేయవలసిన విధుల పట్ల, మొబైల్ నందు, పోలింగ్ సమయం పట్ల వివిధ అంశాలతో కూడిన పూర్తి అవగాహన కల్పించారు. పోలింగ్ స్టేషన్ల వద్ద ప్రజలకు 100 మీటర్ల పరిధిలో గూమి కూడకుండా క్యూలైన్లను పాటిస్తూ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా చూడాలని సూచించారు. ప్రతి ఒక్క సిబ్బంది విధులు నిర్వహించే పోలింగ్ స్టేషన్ పరిధిలో వచ్చే ఉన్నతాధికారుల మొబైల్ నెంబర్లను ముందుగానే తీసుకోవాలని సూచించారు. రూట్ మొబైల్స్ నందు సిబ్బంది రిసెప్షన్ సెంటర్‌కు వచ్చేంతవరకు అప్రమత్తంగా ఉంటూ తమ విధులను పూర్తిగా నిర్వర్తించాలని తెలిపారు. కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ అశోక్ కుమార్, ఏసీపీ ప్రకాష్, ఎస్ఐ బన్సీలాల్, మంచిర్యాల రూరల్ సీఐ అశోక్ కుమార్, లక్సెట్టిపేట్ సీఐ నరేందర్, ఎస్ఐలతో పాటు రూట్ మొబైల్స్ ఇన్‌చార్జి పాల్గొన్నారు.

ఇండియా కూటమిని గెలిపించాలని కరపత్రాలు విడుదల

నవతెలంగాణ-నస్పూర్



కరపత్రాలు విడుదల చేస్తున్న ఎస్‌సీసీడబ్ల్యూయూ

లోక్‌సభ ఎన్నికల్లో ఫాసిస్ట్ ఆర్ఎస్ఎస్ బీజేపీ కూటమిని ఓడించి, ఇండియా కూటమిని గెలిపించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్(ఎస్‌సీసీడబ్ల్యూయూ-ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో శనివారం కరపత్రాలను విడుదల చేశారు. శ్రీరాంపూర్‌లో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వద్ద నిర్వహించిన గేట్ మీటింగ్‌లో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు డి బ్రహ్మానందం మాట్లాడుతూ దేశ ప్రజలపై ప్రత్యక్ష, పరోక్ష పన్నుల భారాలను భారీగా పెంచుతూ, ప్రభుత్వ సంపదను కార్పొరేట్ వర్గాలకు దోచిపెడుతూ, అపర కుబేరులకు పన్నుల రాయితీలు, రుణ మాఫీలు కల్పిస్తూ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న బీజేపీ మోడీ ప్రభుత్వాన్ని దానితో జతకట్టిన కూటమిని ఓడించాలన్నారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడం కోసం బీజేపీ మరొకసారి అధికారంలోకి రావాలని అనుకుంటుందాన్నారు. ఇప్పటికే అనేక బిరుదులు పొందిన మినీ రత్న, మహారత్న, నవరత్న, కంపెనీలను ఆధానీ, అంబానీలకు తాకట్టు పెట్టడం జరిగిందనీ, ఈ దేశానికి రూ.లక్షల కోట్ల సంపాదను సంపాదించి పెట్టె నౌకాయానం, విమాన యానం, రైల్వే, కోల్ ఇండియా, బ్యాంకింగ్, ఎల్ఐసీ, లాంటి సంస్థలను కూడా పెట్టుబడుదారులకు అమ్మేస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్‌బీకేఎస్ రాష్ట్ర నాయకులు పోతుల కిష్టయ్య, సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఎస్‌సీసీడబ్ల్యూయూ-ఐఎఫ్‌టీయూ) శ్రీరాంపూర్ డివిజనల్ నాయకులు వెంకన్న, సుధాకర్, శంకర్, సమ్మయ్య, రాంబాబు, విజయేందర్, రాము, శ్రీను, ఎల్లయ్య సత్య అక్క శారద, కవిత, మల్లేశ్వరి, సుప్రియ, విజయ, శిరీష పాల్గొన్నారు.

చివరి రోజు జోరుగా కాంగ్రెస్ ప్రచారం



రెబ్బెన ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-రెబ్బెన

రెబ్బెన గ్రామపంచాయతీలోని సింగల్ గూడ గ్రామంలో చివరి రోజు కాంగ్రెస్ శ్రేణులు జోరుగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణక్కను చేతి గుర్తుకు ఓటు వేయ్యాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. దేశ రాజ్యాంగ రక్షణతో పాటు రిజర్వేషన్లు కొనసాగలంటే ఇండియా కూటమి అధికారంలో రావాలని నాయకులు అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లావుడ్యా రమేష్, జడ్పీటీసీ వేముర్ల సంతోష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గం దేవాజీ, ఎంపీటీసీ పెసరి మధునయ్య, టౌన్ అధ్యక్షుడు వనమల మురళీ, మండల మైనార్టీ అధ్యక్షుడు ఇంరోజ్, సీనియర్ నాయకులు మోడెం చిరంజీవి గౌడ్, మాజీ ఉపసర్పంచ్ మడ్డి శ్రీనివాస్ గౌడ్, నాయకులు సురేష్ జైస్వాల్, బొంగు నర్సింగరావు, వడై నగేష్, మోడెం రాజగౌడ్, వడ్లూరి తిరుపతి, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

బేల : కాంగ్రెస్ త్యాగాలతో పుట్టిన పార్టీ అని, దేశం కోసం ఎం చేయాలన్న అది కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యమని మాజీ రాష్ట డైరీ చైర్మన్ లోక భూమా రెడ్డి అన్నారు. శనివారం బేల మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రం దేశం అభివృద్ధి జరగాలన్న రాష్ట్రంలో అధికారంలో వచ్చినట్లు, రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావాలని ఆకాంక్షించారు. దీనికి ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థిగా ఆత్రం సుగుణను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు ఫైజుల్ల ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ గుండావార్, నాయకులు వామన్, బాపురావ్, నారాయణ్, విలాస్ పటేల్ ఉన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



నవతెలంగాణ-ఉట్నూర్

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేష్ అన్నారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్‌చౌక్, అంగడిబజార్, శివాజీచౌక్ తదితర ప్రాంతాల్లో మండల నాయకులతో కలిసి గడపగడపకు తిరుగుతూ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని నియోజకవర్గాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాయని తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో సాడిగే రాజ్‌కుమార్, సుమన్, నాతరి నరేష్, ప్రభాకర్, నర్సిములు, అన్వేష్, దినేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సుగుణక్కను గెలిపిద్దాం

నవతెలంగాణ-తలమడుగు

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కుచులాపూర్, ఉమ్డం, ఖోడద్, సుంకిడి గ్రామాలలో పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని జెడ్పిటిసి గోక గణేష్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. సుంకిడి గ్రామంలో మైసమ్మ సంఘం సభ్యులు 10 మంది, ఝరి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాల సంఘం అధ్యక్షుడు గడుగు పొచ్చన్న కాంగ్రెస్ పార్టీలో చేశారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు కళ్యాణం రాజేశ్వర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ ప్రకాష్‌రావు, ఎంపీటీసీలు మాధవ్, వెంకన్న యాదవ్, మల్లయ్య, మైనారిటీ సెల్ అధ్యక్షులు రఫీక్, జైతు పటేల్, మోహన్‌రెడ్డి, సళ్ల దేవన్న, రాములు, గణేష్, బెల్లం శంకర్ పాల్గొన్నారు.



మతోన్మాద, కార్పొరేట్ శక్తులను ఓడించాలి



నవతెలంగాణ-నస్పూర్

మతోన్మాద, కార్పొరేట్ శక్తులను ఓడించి అభివృద్ధి పనులను చేసే వ్యక్తిని, విజ్ఞానవంతులను గెలిపించాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ స్వతంత్ర అభ్యర్థి ప్రొఫెసర్ పంతుకాలా శ్రీనివాస్ అన్నారు. శనివారం తనను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మతోన్మాద పార్టీ అయిన బిజెపి, ఇతర రాష్ట్రాలలో ఇండస్ట్రీలను స్థాపించి స్థానికులను మోసం చేస్తున్న వ్యక్తులను ఓడించాలని పేర్కొన్నారు. ప్రలోభాలకు గురి కాకుండా నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడే వ్యక్తిని ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ నాయకుడు వేల్పుల సంజయ్, కంచర్ల బద్రి, కల్వల రాజశేఖర్, సుమలత, గోసిక రాహుల్ పాల్గొన్నారు.

పేద ప్రజలకు అండా.. కాంగ్రెస్ ఎజెండా



నవతెలంగాణ-హాజీపూర్

పేదల పక్షాన కాంగ్రెస్ ఉంటుందని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు. శనివారం మండలంలోని ర్యాలీ, పెద్ద గోపాల్‌పూర్, చిన్న గోపాల్ పూర్, నాగారం, గడ్పూర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. 13న జరగబోయే పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి గడ్డం వంశీ కృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గిరిజన గ్రామాల అభివృద్ధికి కట్టుబడి వున్నట్లు తెలిపారు.

ఉపాధి కూలి రూ.400 పెంచుతాం



నవతెలంగాణ-తాండూర్

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉపాధి హామీ కూలీలకు రోజు వారి కూలి రూ.400 పెంచుతామని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచందర్ తెలిపారు. శనివారం బెల్లంపల్లి మండలం చంద్రవల్లి, బుధకాలన్ గ్రామమాలలో టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు గ్రామస్తులు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

పోటాపోటీగా బైక్ ర్యాలీలు



నవతెలంగాణ-మంచిర్యాల

పార్లమెంట్ ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో శనివారం మంచిర్యాలలో నాయకులూ పట్టణంలో పోట పోటీగా బైకు ర్యాలీలు నిర్వహించారు. అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున యువకులతో బైక్ ర్యాలీలు నిర్వహించి తమ నాయకుడిని గెలిపించాలని పట్టణంలో ప్రచారం చేశారు. గత కొన్ని రోజులుగా పలు రకాలుగా ప్రచారం చేస్తున్నప్పటికీ చివరి రోజు కావడంతో భారీ ర్యాలీలతో హోరెత్తించారు.

ఊరు కట్టడి చేసిన గిరిజనులు



నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని పెద్దాపూర్ కోలంగూడ గ్రామంలో ఊరు కట్టడి చేశారు. ముందుగా తమ గ్రామ దేవత పొలకమ్మ భూర్రి దేవుని మొక్కులు సంస్కృతి సాంప్రదాయాలతో డోలు వాయిస్తూ గ్రామం చుట్టూ తిరుగుతూ చల్లంగా ఉండాలని కొలిచి ప్రత్యేక పూజలు చేసి ఊరు కట్టడి కార్యక్రమం చేపట్టారు. అవుతల దేవుడు ఇవుతలకు రాకుండా ఇవుతల దేవుడు అవుతలకు పోకుండా కట్టిన కట్టు ఎవరికి కట్టు సుమయ్యా నీ కట్టు కాదు, నా కట్టు కాదు లోవ భీమన్న కట్టెరా అంటూ గ్రామస్తులు ఊరు కట్టడి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు టేకం మెంగు, ఆత్రం భీంరావు, తెకం చిన్ను, కొడప భీంరావ్, ఆత్రం మహేశ్, టేకం భగవంత్ రావు, రాజు పాల్గొన్నారు.